www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక : 264 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 13, శనివారం,డిసెంబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 264 | Rangareddy | Editor : Yela.Purushotham | 13, Saturday, December ,2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## గ్రామ అభివృద్ధి కోసం సేవ చేసేందుకు సర్పంచ్ గా గెలిపించండి..



మొయినాబాద్,12 డిసెంబర్ (నగర నిజం):వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి పూలపల్లి రాణి దయానంద్ అన్నారు. రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా మొయినాబాద్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని చివరి రోజు సర్పంచ్ అభ్యర్థి పూలపల్లి రాణి నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రజాసేవ లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ప్రజలందరూ ఆశీర్వదించి సర్పంచి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు గ్రామంలో ఉన్న ప్రజలందరికీ ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు ఎల్లవేళలా గ్రామంలో ఉంటూ ప్రజాసేవ చేసేందుకే సర్పంచిగా పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ గ్రామంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు గ్రామ ప్రజలే నా కుటుంబ సభ్యుల ని నాకు అండగా ఉంటూ బలంగా ఉన్న ప్రజలు అందరూ సహకరించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్గా గెలిపిస్తారని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే వ్యక్తిని సర్పంచిగా ఎన్నుకోండి..

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్యలు..
- ముగిసిన ఎన్నికల ప్రచార జోరులు..



మొయినాబాద్,12 డిసెంబర్ ( నగర నిజం):అభివృద్ధి లక్ష్యంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ ను గెలిపించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలయాళంలో అన్నారు శు క్రవారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో ఎన్నికల ప్రచారం ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చేసే అభ్యర్థులు సర్పంచ్ గా గెల్పొందితే గ్రామాభివృద్ధి తో పాటు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉండవని పేర్కొన్నారు బాకారంలో శ్రీనివాస్ యాదవ్ అభివృద్ధి చేసేందుకు కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారని అన్నారు ప్రభుత్వపరంగా అభివృద్ధి చేసేందుకు మా వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ ఎన్నికల్లో గెలిపించి గ్రామ ఆదర్శ గ్రామ అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని ఓటర్లకు నాయకులకు కోరారు. ముగిసిన ఎన్నికల ప్రచారం...మొయినాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారం శుక్రవారంతో ముగిసింది దీంతో గ్రామాలలో ఎన్నికల ప్రచారం సందడి నువ్వా నేనా అన్నట్టుగా అభ్యర్థులు తోటిపడి ప్రచారంతోపాటు ర్యాలీలు నిర్వహించారు ఏ గ్రామంలో చూసిన ప్రచార ఓరు జోరు కనిపించింది ఇద్దరు ఉన్నచోట ప్రచారం కోరేత్తింది శుక్రవారంతో ఎన్నికల ప్రచారం తెరపడింది.

## సర్పంచ్ గా ఆశీర్వదించండి... ఐదేండ్లు అండగా ఉంటా

- గ్రామంలో విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యత
- యువతకు క్రీడా ప్రాంగణం, గ్రంథాలయ ఏర్పాటుకు కృషి
- ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి
- కప్పపహాడ్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జంగిలి శివకుమార్
- మద్దతు దారులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12 ( నగరనిజం ) : సర్పంచ్ గా గెలిచిన తరువాత ఐదేండ్లు అండగా ఉంటానని, ఓటర్లు ఆలోచించి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని కప్పపహాడ్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జంగిలి శివకుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో మద్దతు దారులతో కలిసి సర్పంచ్ అభ్యర్థి జంగిలి శివకుమార్ ఇంటింటికి తిరుగుతూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో మహిళలు, గ్రామస్తులు తమకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతున్నారని అన్నారు. గ్రామంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పక్షాన నిలబడి, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, కులాలకు, మతాలకు అతీతంగా కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజాప్రతినిదుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పేద ప్రజల సమస్యలను తీర్చడానికి ఎన్నికల్లో వచ్చానని, తనను గ్రామ ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తూ, ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతానన్నారు. ప్రజా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానన్నారు. కావున గ్రామ ప్రజలంతా ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీ గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సప్పగూడ సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్‌కు ఎస్టీ జోసెఫ్ జ్ఞాన జ్యోతి పాఠశాల సిబ్బంది సన్మానం



షాద్ నగర్, 12 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని చేగూర్‌లో ఉన్న ఎస్టీ జోసెఫ్ జ్ఞాన జ్యోతి పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ దీప టీచర్ ఆధ్వర్యంలో, నర్సప్పగూడ గ్రామ నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొని సర్పంచ్‌పై పూలమాలలు వేసి శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. గ్రామ అభివృద్ధిలో కలిసి పనిచేస్తామని, నాణ్యమైన విద్యాభివృద్ధికి పాఠశాల తరపున పూర్తి సహకారం అందించనున్నట్లు ప్రిన్సిపాల్ దీప తెలిపారు. గ్రామాభివృద్ధికి తాము కృషి చేస్తామని సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాసులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## గెలిపించండి... ధర్మన్నగూడ - తులేకలాన్ రోడ్డు బాగు చేస్తా

- ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాల కల్పనకు కృషి
- గ్రామంలో నూతన గ్రంథాలయ ఏర్పాటుకు ప్రత్యేక కృషి
- అభివృద్ధే ధ్యేయం, ప్రజాసేవే మా లక్ష్యం
- అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అండగా ఉంటా
- అవకాశవాదుల ప్రోలోభాలకు ఓటర్లు లొంగొద్దు
- నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తా
- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- ధర్మన్నగూడ గ్రామ సీపీఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థి మండల సరిత - గోపాలకృష్ణ
- ధర్మన్నగూడలో మద్దతుదారులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం







ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12 ( నగరనిజం ) : తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ధర్మన్నగూడ గ్రామ సీపీఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థి మండల సరిత – గోపాలకృష్ణ గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి మండల సరిత – గోపాలకృష్ణ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... మండలంలోని ధర్మన్నగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి, ప్రతి సంక్రాంతికి క్రీడోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకురాలిగా సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. నూతన ఫించన్లు, రేషన్ కార్డుల కొరకు కృషి చేస్తానని తెలిపారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని గ్రామ ప్రజలను ఆమె కోరారు. ఎన్నికల ప్రచారంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పి.అంజయ్య, మాజీ సర్పంచ్ భాషయ్య, నాయకులు శ్రీమన్నారాయణ, రమేష్, శ్రీశైలం, ఉమ, నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల ఫేజ్-1 ఫలితాల్లో బిజెపి కి గ్రామీణ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి ధన్యవాదాలు

- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



హైదరాబాద్ డిసెంబర్ 12 (నగరనిజం న్యూస్ )బీపంచాయతీ ఎన్నికల ఫేజ్%–%1 ఫలితాల్లో భారతీయ జనతా పార్టీకి గ్రామీణ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి హృదయపూర్వక ధన్యవాదాలు. బిజెపి మంచి విజయం సాధించడం%ొ% గ్రామాల్లో పార్టీ క్రమేణా బలోపేతం అవుతోందని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధికి కట్టుబడి ఉంది.గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు– కొత్త రోడ్లు, వీధి దీపాలు, స్మశానవాటికలు, రైతు వేదికలు, పేదల కోసం ఉచిత బియ్యం, పక్కా ఇండ్లు, మరుగుదొడ్లు, ఉజ్వలా గ్యాస్ కనెక్షన్లు, మహిళ సంఘాలకు రుణాలు, యువతకు స్వయం ఉపాధి పథకాలు, ఉపాధి హామీ నిధులు, తాగునీరు, ఆరోగ్య భద్రత, పిఎం కిసాన్ వంటి పథకాలు – గ్రామీణ జీవనాన్ని గణనీయంగా మార్చుతున్నాయి. ఈ అభివృద్ధి పట్ల ఉన్న ప్రజల నమ్మకమే బిజెపికి వచ్చిన ఈ విజయానికి కారణం.ఇంకా మిగిలిన స్థానిక సంస్థల ఫేజ్–2, ఫేజ్–3 ఎన్నికల్లో బిజెపి మరింత బలంగా పోటీ చేస్తుంది. బిజెపి కార్యకర్తలందరికీ విజ్ఞప్తి– ప్రజల్లోకి వెళ్లండి, గ్రామాల్లో కేంద్రం చేస్తున్న అభివృద్ధిని వివరించండి, బిజెపిని మరింత బలపరచండి. గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ భవిష్యత్తు కోసం మిగిలిన రెండు దశల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపిని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేసారు.

# తనకు కూడా టైమ్ వస్తుందని తానును కూడా ఏదో రోజు సిఎం అవుతా..

- ఛేంజ్ ఆఫ్ ల్యాండ్స్ జివోల మీద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంతకం పెట్టారు
- బిఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పడం ఇంకా మొదలు పెట్ట లేదు
- టాస్ మాత్రమే వేశాను.. అసలు కథ ముందుందని..వారి బెదిరింపులకు భయపడను
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ డిసెంబర్ 12 (నగరనిజం న్యూస్) ఛేంజ్ ఆఫ్ ల్యాండ్స్ జివోల మీద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంతకం పెట్టారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు.తనకు కూడా టైమ్ వస్తుందని తానును కూడా ఏదో రోజు సిఎం అవుతానని అన్నారు. బిఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పడం ఇంకా మొదలు పెట్ట లేదని, బిఆర్ఎస్ నేలతపై మరోసారి ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అవినీతిపై అరెస్టులు ఉంటాయని చెప్పి.. ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని, హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు ఎలా మాట్లాడుతారు? అని ప్రశ్నించారు. అగ్నికి ఆజ్యం పోసింది బిఆర్ఎస్ అని కవిత విమర్శించారు. తన భర్త ఫొటో చూపిస్తూ..బిజెఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎందుకు మాట్లాడుతున్నారని, అప్పుడే ఎందుకంత భయపడుతున్నారని నిలదీశారు టాస్ మాత్రమే వేశానని, అసలు కథ ముందుందని, వారి బెదిరింపులకు భయపడనని అన్నారు. పదేళ్లలో తాను ఒక్క రూపాయి కూడా లాభం పొందలేదని, తాను సిఎం అయితే 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపై విచారణ చేయిస్తానని తెలియజేశారు. బిఆర్ఎస్ అవినీతి ప్రశ్నిస్తూ..సిఎం రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చారని, బిఆర్ఎస్ హయాంలో పరిశ్రమల భూమిని.. నివాస భూమిగా మార్చారని మండిపడ్డారు. పోచం పల్లి ఫామ్ హౌస్ కేసును ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని, మీరు చేసిన అక్రమాలను తనపై రుద్దొద్దని తనకు ఎవరితోనూ ఎలాంటి అండర్‌స్టాండింగ్ లేదని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో ఎంతో మందిని బెదిరించి డబ్బులు తెచ్చుకున్నారని కవిత ధ్వజమెత్తారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి గోపలి ఏమీమా

- ఆశీర్వదించండి.. గెలిపించండి అంటూ జోరుగా ప్రచారం
- తండాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- మంగళగడ్డ తండా, మర్లకుంట తండాల్లో ఇంటింటా ప్రచారం
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12 ( నగరనిజం ) : యాచారం మండలం కురుమిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోపలి ఏమీమా (పంతులమ్మ) ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కురుమిద్ద అనుబంధ గ్రామమైన మంగళగడ్డతండా, మర్లకుంట తండాల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గోపలి ఏమిమా ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి ఏమీమా మాట్లాడుతూ... గ్రామంలో మహిళలు గ్రామస్తులు తమకు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబాలల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇతరుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రజలకు సేవ చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఆశీర్వదించి గెలిపిస్తే.. గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. సీసీ కెమెరాలు, అంతర్గత మురికి కాలువలు, విద్యుత్ దీపాలు, మంచినీటి సరఫరాను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరుకు కొరకు కృషి చేస్తానని తెలిపారు. విద్యాభివృద్ధికి కోసం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తానన్నారు. పదవి కోసం రాలేదని.. ప్రగతి కోసం వచ్చానని పేర్కొన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. నిస్వార్థంగా గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని అన్నారు. తండాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్థానని స్పష్టం చేశారు. తాను గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ గా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కావున గ్రామ ప్రజలంతా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎముకలు కొరికేలా చలి తీవ్రత..

- హైదరాబాద్ లో గణనీయంగా పడిపోయిన సాధారణ ఉష్ణోగ్రతలు
- మొయినాబాద్ శివార్లలో 5.4ళీ సెంటీ గ్రేడ్ ,శెరిలింగం పల్లి ,ఇబ్రహీంపట్నంలో 6.3ళీ సెంటీ గ్రేడ్ నమోదు



హైదరాబాద్ డిసెంబర్ 12 (నగరనిజం న్యూస్)భాగ్యనగరంలో చలి వణికిస్తోంది, ఎముకలు కొరికేలా చలి తీవ్రత మారింది. హైదరాబాద్ లో సాధారణ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. తెల్లవారుజామున బయటక రావాలంటే భయం వేస్తోంది. నీళ్లను ముట్టుకుంటే చాలు కరిచేస్తున్నాయి. జనం చలితో వణికిపోతున్నారు. శుక్రవారం ఉదయం జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాంతాలలో 12 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ శివారులో శెరిలింగం పల్లి 6.3ళీ సెంటీ గ్రేడ్, మొయినాబాద్ వంటి శివార్లలో 5.4ళీ సెంటీ గ్రేడ్ ఇబ్రహీంపట్నంలో 6.3ళీ సెంటీ గ్రేడ్ నమోదయ్యాయి. సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు చలి గాలులు, పొగమంచుతో రహదారులు కమ్ముకుంటున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. పొగ మంచు, శీతల గాలుల కారణంగా రాత్రి పూట చలి ఎక్కువగా ఉంటుందని, రానున్న మూడు రోజుల్లో మరింతగా ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. రాత్రి కంటే ఉదయం 4 గంటల ప్రాంతంలో చలి ఎక్కువగా నమోదవుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తుందని, వాతావరణ శాఖ వెల్లడించింది.

# పోస్టినా ఫౌండేషన్ ఆద్వర్యం లో 100 మంది పెదలకు బ్లాంకెట్స్ పంపిణీ






హైదరాబాద్ డిసెంబర్ 12 (నగరనిజం న్యూస్ )పోస్టినా ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతిఆద్వర్యం లో పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్, మరియు హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ సహకారం తో సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని ఉప్పరపల్లి అత్తాపూర్ ఏరియాలో 100 మంది పెదలకు బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగినది .ఈ కార్యక్రం లో పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో పి.జగదీష్ కుమార్,జి మధుకర్ గౌడ్, ఎం. ఆనంద మురళి, సిహెచ్ .కళ, రూపా దేవి, షరీఫ్ ఉన్నిసా , లావణ్య ,ప్రేమలత, ఉషారాణి, శేషు, లతా, జోస్పీన్, సావిత్రి, కవిత, .శశి కుమారి, రాజు, .నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది

- రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా
- బిజే ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను అరెస్టు





హైదరాబాద్ డిసెంబర్ 12 (నగరనిజం న్యూస్ )సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.ఇది ముమ్మాటికీ ఆర్థిక నేరమే నన్నారు. డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారని హెచ్చరించారు. సీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ.100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యో శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమే మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్రానికి వచ్చే ప్రయోజనమేంటో సీఎం చెప్పాలని డిమాండ్ చేసారు. అంతర్జాతీయ ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడితే, అప్పీయరెన్స్ ఫీజు కింద రూ.70 కోట్లు తీసుకుంటారని మీడియా చూసా మరి మెస్సీకి ఇచ్చే అప్పీయరెన్స్ ఫీజు ఏ ప్రభుత్వ శాఖ ఇస్తోంది. దాని వల్ల కలిగే ప్రయోజనమేంటని ప్రశ్నించారు. మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. సింగరేణి, పర్యాటక, క్రీడల శాఖల నుంచి నిధులను మెస్సీ టూర్ కు మళ్లించినట్టు సమాచారం. ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో ఈ మూడు శాఖలకు కలిగే ప్రయోజనమేంటి దేశంలోనే అత్యుత్తమ పది క్రికెట్ గ్రౌండ్లలో ఒకటైన ఉప్పల్ స్టేడియానికి ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో తూట్లు పొడుస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్ క్రికెట్ గ్రౌండును ఫుట్ బాల్ గ్రౌండుగా మార్చాలి. మ్యాచ్ ముగిసాక మళ్లీ దాన్ని క్రికెట్ గ్రౌండుగా మార్చాలి. దీని కోసం రూ.10 కోట్ల వరకు ఖర్చు కావచ్చుట. మరి ఇదంతా దుబారా కాదా, దీని వల్ల ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ నాణ్యత దెబ్బతినదా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సింగరేణి శాఖను సీఎం రేవంత్ టీమ్ కు స్పాన్సరుగా ఉండడానికి ఎందుకు అంగీకరించారో చెప్పాలని డిమాండ్ చేసారు.. సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూర్తిగా సరెండర్ అయ్యారు. భట్టి ఆర్థిక శాఖ బిల్లుల క్లియరెన్సుకు 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నా సీఎం పట్టించుకోవడం లేదు. అందుకే ఇపుడు సీఎం రేవంత్ ఫుట్ బాల్ సరదా కోసం డిప్యూటీ సీఎం తన సింగరేణి శాఖ ద్వారా పూర్తిగా సహకరిస్తున్నారు రేవంత్ రెడ్డి కాలేజీ రోజుల్లో ఫుట్ బాల్ ఆడేవారట. అప్పటి సరదా తీర్చుకోవడం కోసం ఇపుడు మెస్సీతో రాష్ట్ర ప్రభుత్వ సొమ్ముతో ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుతున్నారు. ఒక గంటన్నర మ్యాచ్ కోసం సీఎం ముందుగా ప్రాక్టీస్ చేసుకోవడానికి మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఏకంగా ఫుట్ బాల్ గ్రౌండును ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. రూ.వంద కోట్ల ప్రజాధనంతో నీ ఫుట్ బాల్ సరదా తీర్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ... ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారు. గుర్తుంచుకో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగానే ఈ ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అని సిగ్గులేకుండా చెప్తున్న మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఈ ఫుట్ బాల్ మ్యాచ్ తో తెలంగాణ ఎలా రైజింగ్ అవుతుందో చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ జరిగింది డిసెంబరు 8,9 తేదీల్లో. ఆ సమ్మిట్ ముగిసిన నాలుగు రోజులకు ఈ ఫుట్ బాల్ మ్యాచ్ నిర్విహిస్తూ, ఈ మ్యాచ్ సమ్మిట్ లో భాగమని చెప్పేందుకు మంత్రులకు సిగ్గుండాలన్నారు. అసలు గ్లోబల్ సమ్మిట్ ప్లానింగులో ఈ ఫుట్ బాల్ మ్యాచ్ లేనే లేదు. అసలు రేవంత్ సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న విషయం ఈ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీకి తెలుసా కేరళ ప్రభుత్వం ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించడం తమ వల్ల కాదని నిరాకరిస్తే, మెస్సీ ఇండియా టూర్ ను ప్లాన్ చేసిన ఈవెంట్ ఆర్గనైజేషన్ సీఎం రేవంత్ రెడ్డిని ముంబైలో కలిసి తెలంగాణలో నిర్వహించాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి సుశీల్ కుమార్ షిండే మనవరాలి పెళ్లి కోసం సీఎం రేవంత్ రెడ్డి అక్టోబరు 31న ముంబై వెళ్లినపుడు అక్కడ ఫుట్ బాల్ మ్యాచ్ ఈవెంట్ ఆర్గనైజర్లు కలిశారు. అంటే హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టాలనేది నెల రోజుల క్రితం డిసైడ్ అయింది. కానీ గ్లోబల్ సమ్మిట్ మూడు నెలల క్రితం డిసైండ్ అయింది. మరి వాస్తవాలు ఇలా ఉంటే సీఎం, మంతులు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఫుట్ బాల్ మ్యాచ్ అనడం సిగ్గుచేటు. సీఎం రేవంత్ తన సరదా కోసం ఫుట్ బాల్ ఆడుకునేట్టయితే, అందుకు స్పాన్సర్లను చూసుకోవాలి. కానీ సర్కార్ సొమ్ముతో ఫుట్ బాల్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమే. బీఆర్ఎస్ సర్కార్ ఈ కార్ రేసింగ్ ఈవెంట్ ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందంటున్న రేవంత్ సర్కార్ ... మరి ఇపుడు ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం కాదా. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి శిక్షార్హుడు కాదా ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహణ కోసం ప్రజాధనం ఖర్చు చేయడంపై క్యాబినెటు భేటీలో చర్చ జరిగిందా. మరి రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా మేం లేవనెత్తిన ఈ ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పిన తర్వాతనే ఫుట్ బాల్ మ్యాచ్ ఆడాలి. లేదంటే ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కు వ్యతిరేకంగా బిజెపి మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

# శేరిపల్లి సర్పంచిగా విజయం సాధించిన గజ్జల అరుణ శ్రీనివాస్ రెడ్డి



గజ్వేల్ మండలం, డిసెంబర్ ,12,(నగర నిజం): శేరిపల్లి గ్రామపంచాయతీకి హెూదా హెూరిగా జరిగిన పంచాయతీ ఎన్నికల పోరులో గజ్జల అరుణ శ్రీనివాస్ రెడ్డి హెూరాహెూరీగా జరిగిన పోరులో విజయం సాధించి సర్పంచ్ సీటును కైవసం చేసుకున్నారు. హెూరా హెూరీ గా జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల పోరులో శేరిపల్లి ప్రజలు అనూహ్య రీతిలో తీర్పునిచ్చారు. ఈ మేరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థులు బరిలో దిగారు. ఈ నేపథ్యంలో నువ్వా నేనా అన్నట్లుగా సాగిన పంచాయతీ ఎన్నికల పోరాటంలో శేరిపల్లి ప్రజలు గజ్జల అరుణ శ్రీనివాస్ రెడ్డి కి జై కొట్టారు. ఈ నేపథ్యంలో తన సమీప ప్రత్యర్థి పై 65 ఓట్ల భారీ ఆదిత్యంతో సర్పంచ్ గా విజయం సాధించారు.ఈ నేపథ్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గజ్జల అరుణ శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఎన్నికల్లో విజయం సాధించిన ఇతర వార్డు సభ్యులకు గెలుపు పత్రాలను అందజేశారు. ఈ ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

నగరనిజం

13 శనివారం,డిసెంబర్,2025

# గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ జన్మదిన వేడుకలు

• గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్,12,(నగర నిజం): గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడెం శ్రీనివాస్ రెడ్డి, గుంటుక శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, ఇదిగాని శివులు, కప్ప భాస్కర్, అరుణ్ కుమార్, శ్రావణ్, బాలగౌడ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భారీలో ఎలిగటి కలపన.



ఖమ్మం : ( నగర నిజం బ్యూరో) డిసెంబర్ 12,బిజెపి బలపరిచిన నేలకొండపల్లి గ్రామపంచాయతీ అభ్యర్థి ఎలగటి కల్పన మాట్లాడుతూ తమ అమూల్యమైన ఓటు రింగు గుర్తుపై ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించండి మీరు వేసే ఓటు అభివృద్ధికి మెట్టు ఖమ్మం జిల్లాలో మన గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని మన గ్రామాని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. బిజెపి అభ్యర్థి పొంగుర్తి సుధాకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు నీతి నియమాలు పాటిస్తూ ఎక్కడ కూడా డబ్బు తీసుకోకుండా ఎలిగటి కల్పన గెలిపించాలని ఈనాడు నరేంద్ర మోడీ నాయకత్న ఈనాడు గ్రామ పంచాయతీకి వచ్చే నిధులను అన్ని కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చేయన్ని సీసీ రోడ్లు గాని సైడ్ డ్రైనేజీలు గాని వైకుంతధామాలు అనేక పథకాలు కేంద్ర ప్రభుత్వ పథకాలే ఆ పథకాల ప్రజలు ఈనాడు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. ఈనాడు అవినీతి కాంగ్రెస్ గుర్తించాలి అంతకుముందు పదేళ్లు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ ఏం పని చేయలేదు. ఈనాడు కొత్త కార్యకర్తగా బిజెపి నుంచి పోటీ చేస్తున్న ఎలగటి కల్పన కి ప్రజలు పెద్ద చర్చ జరుపుతున్నారు. నేలకొండపల్లిలో మేము గెలుస్తామో ఓడిపోతామో తెలియదు గాని నేలకొండపల్లి ప్రజలందరూ కూడా బిజెపిని విచిత్రంగా చూస్తున్నారు.ఇంతగానో ప్రజల్లో చర్చ ఏందంటే నరేంద్ర మోడీ నాయకత్వన ఈనాడు కల్పన పోటీ చేయటం అభివృద్ధి కావాలంటే కేంద్ర ప్రభుత్వ పథకాలు అనేక సంక్షేమ పథకాలు ఈనాడు తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి పదేపదే ఎన్నో సార్లు అన్నాడు కేంద్ర ప్రభుత్వం నిధుల కోసం ఎన్నికలు పెడుతున్నామని అన్నాడు.అంటే రాష్ట్రంలో ఎలాంటివి నిధులు లేవు అని అందుకనే కలపన ని గెలిపించాలని భారతీయ జనతా పార్టీకి సపోర్ట్ చేయాలని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు అందరు కూడా ఈ ఎన్నికలలో మన కమలం పువ్వు నుంచి కాకుండా ఉంగరం గుర్తుగా మేము భారతీయ జనతా పార్టీ తరపున ఎలగటి కల్పనా గ్రామపంచాయతీ సర్పంచ్ గా బారీ లో దించటం జరిగినది కు ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారు. మీరందరూ కూడా బిజెపి తరపున కమలం పువ్వు గుర్తు అదేవిధంగా నరేంద్ర మోడీ మోదీ తరపున ఏదైతే మా అభ్యర్థి ఉన్నారో సర్పంచ్ బారిలో ఉన్నారో ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరుకుంటున్నానని అన్నారు.

# నర్సప్పగూడ సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్‌కు ఘన సన్మానించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,



షాద్ నగర్, 12 డిసెంబర్ (నగర నిజం):నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ గోవింద అశోక్ సహకారంతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నిర్వహించారు.గ్రామ అభివృద్ధికి నూతన సర్పంచ్ కృషి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవింద అశోక్, మరియు ఎన్కిరాల నరసింహ గౌడ్, సిద్దు, కె శేఖర్, జె మలయ్య, కే సత్యం, జె శేఖర్, ఎన్ శ్రీశైలం, కే ఆంజనేయులు, అశోక్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ మండలం, డిసెంబర్ ,12,(నగర నిజం): బూరుగుపల్లి గ్రామంలో సర్పంచ్ స్థానిక సంస్థ ఎన్నికలలో కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్న గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి , బూరుగుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి , వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు**

# తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమిట్‌ను సందర్శించిన హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



హయత్ నగర్, డిసెంబర్ 12, (నగర నిజం) హయత్‌నగర్: తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమిట్‌ను శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్ కు చెందిన ఎన్ సి సి విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా సందర్శించారు. అత్యాధునిక సాంకేతికత, భవిష్యత్ విద్యా మార్గాలు, ఉద్యోగ అవకాశాల పై అవగాహన కల్పించే స్టాల్‌లను విద్యార్థులు ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ గ్లోబల్ సమిట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఫ్యూచర్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్, డ్రోన్ టెక్నాలజీ, నూతన పోలీసింగ్ సిస్టమ్, పరిశ్రమల ఉత్పత్తులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విభాగాల ప్రత్యేక స్టాల్‌లు విద్యార్థులకు ఆకర్షణగా నిలిచాయి. ప్రతి విభాగం అందిస్తున్న సేవలు, భవిష్యత్ అవకాశాలు మరియు ఆవిష్కరణలను విద్యార్థులు సమగ్రంగా తెలుసుకున్నారు. ఈ సందర్శనలో కళాశాల ఎన్సిసి ఏఎన్ఓ డాక్టర్ ధనరాజ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యాదగిరిరెడ్డి, గ్రంథపాలకుడు కెరీర్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. విద్యార్థులు డిగ్రీ తర్వాత ఉన్నత విద్యా అవకాశాలు, పరిశ్రమల స్థాపన, స్టార్ట్-అప్ రంగంలో అవకాశాలు వంటి అంశాలపై విలువైన సమాచారాన్ని పొందారు. అదేవిధంగా, కళాశాల ప్రిన్సిపాల్ మరియు విద్యాశాఖ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా ఎన్ సి సి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమ్మిట్‌లో వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

# అక్కారం సర్పంచ్ శ్రీవాణి హనుమంతుకు శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ ,12,(నగర నిజం): అక్కారం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన గౌలికార్ శ్రీవాణి హనుమంతుకు శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాడి పల్లి శ్రీనివాస్,జంగం రమేష్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి ,గ్రామ అధ్యక్షులు రాజు యాదవ్, వెంకటేష్ యాదవ్, కటకం రాజు, ప్రసాద్, రాజు ,రమేష్, కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపిస్తే,ప్రజలకి సేవ చేస్తా: సర్పంచ్ అభ్యర్థి పందిరి అంజయ్య..

• ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న కమలాపురం గ్రామపంచాయతీ ప్రజలు



ఖమ్మం: (నగర నిజం బ్యూరో) డిసెంబర్ 12 ,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే,ప్రజలకి సేవ చేస్తూ,గ్రామాన్ని కమలాపురం అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని కమలాపురం సర్పంచ్ అభ్యర్థి పందిరి అంజయ్య తెలిపారు. ముదిగొండ మండలంలోని కమలాపురం సర్పంచ్ గా పోటీ చేస్తున్న ఆయన ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కార్యకర్తలు,మద్దతుదారులతో కలిసి శుక్రవారం గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు.గెలిచిన వెంటనే అభివృద్ధి ని ముందుకు తీసుకుపోతానని ఉంగరం గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులో తనకి గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.తనను గెలిపిస్తే ప్రభుత్వ పథకాలను గ్రామంలోని ప్రజలందరికీ పారదర్శకంగా అందజేస్తానని గ్రామంలో ప్రజలు ఆశీస్సులతో తన గెలుపు భారీ మెజార్టీతో ఉంటదని పందిరి అంజయ్య ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచారంలో భారీగా ప్రజలు వార్డు అభ్యర్థులు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అలిరాజ్ పేట సర్పంచ్ ఎల్లేష్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రజ్ఞాపూర్ రజక సంఘం నాయకులు



జగదేవపూర్ మండలం, డిసెంబర్, 12,(నగర నిజం): అలిరాజ్ పేట గ్రామ రజక ముద్దుబిడ్డ రాచమల్ల ఎల్లేష్ సర్పంచిగా భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ప్రజ్ఞాపూర్ రజక సంఘం నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ రజక సంఘం అధ్యక్షుడు మెతుకు నరసింహులు, డ్రైవర్ రాములు, ఆర్ బిఎల్ రాములు, మెతుకు సాయిబాబా, బాలయ్య,చిట్టాపూర్ రాజు, దశరథం, చంద్రం, ఉపేందర్, యాదగిరి, తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ని కలిసిన శ్రీగిరిపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



గజ్వేల్ మండలం, డిసెంబర్, 12,(నగరనిజం): శ్రీగిరి పల్లి గ్రామ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వన బాలస్వామి సర్పంచ్ , వార్డు సభ్యులుగా గెలుపొందిన సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డిని కలవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గెలుపొందిన వారికి శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చంద్రమోహన్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, రవీందర్ రెడ్డి, కుమారస్వామి, ఆంజనేయులు, కన్న యాదవ్, కరుణాకర్ యాదవ్, కరుణాకర్, లచ్చయ్య, సత్యనారాయణ, రవీందర్ గౌడ్, వీరారెడ్డి ,గణేష్, కనకయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నా గెలుపు నల్లేరుపై నడకే : సిపిఎం బలపరిచిన బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి తోల్ల అశ్విని

• ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న చెన్నారం ప్రజలు



ఖమ్మం:(నగర నిజం బ్యూరో) డిసెంబర్ 12, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే,ప్రజలకి సేవ చేస్తూ,గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని, సిపిఎం బలపరిచిన బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి తోల్ల అశ్విని తెలిపారు. నేలకొండపల్లి మండలంలో చెన్నారం గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న ఆమె ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు.బిఆర్ఎస్ సిపిఎం కార్యకర్తలు,మద్దతుదారులతో కలిసి శుక్రవారం గ్రామంలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఉంగరం గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులో తనకి గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబంధు,రైతు భీమా,కల్యాణ లక్ష్మి,ఉచిత విద్యుత్,మిషన్ కాకతీయ,భగీరథ,రుణమాఫీ,కంటి వెలుగు,అమ్మఒడి, కేసిఆర్ కిట్,ఆరోగ్య లక్ష్మి,ఆసరా పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్, గొర్రెల పంపిణీ వంటి పథకాలను కేసీఆర్ ప్రవేశపెట్టారనివివరించారు.తనను గెలిపిస్తే ప్రభుత్వ పథకాలను గ్రామంలోని ప్రజలందరికీ పారదర్శకం అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.అపర దానకర్ణుడు,పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆశీస్సులతో తన గెలుపు నల్లేరు పై నడకేనని అశ్విని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మానుకొండ లక్ష్మణరావు, కిలారి వెంకన్న, చాగంటి మధుసూదన్ రావు, సిపిఎం నాయకులు రచ్చ నరసింహారావు,వార్డు అభ్యర్థులు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతో మాకు సంబంధం లేదు - కుక్కల బాలు ముదిరాజ్

- స్వతంత్ర అభ్యర్థిగా కవ్వ కూడా సర్పంచ్ స్థానం నుండి గెలిచామని స్పష్టీకరణ
- తమకు ఏ పార్టీతో సంబంధం లేదని తేల్చి చెప్పిన సర్పంచ్ తనయుడు కుక్కల బాలు ముదిరాజ్




రాజేంద్రనగర్,డిసెంబర్12(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవ్వగూడ సర్పంచ్ స్థానానికి తాము స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచామని, తమకు ఏ పార్టీతో సంబంధం లేదని గ్రామ సర్పంచ్ తనయుడు కుక్కల బాలు ముదిరాజ్ స్పష్టం చేశారు. సర్పంచ్ గా ఎన్నికైన తమ తల్లి కుక్కల ఇందిర ఈశ్వరయ్య ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ కి చెందినవారని ఓ దిన పత్రికలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని బాలు ముదిరాజ్ మండిపడ్డారు. తమ తల్లి ఇందిర ఈశ్వరయ్య స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గ్రామ ప్రజల ఆదరాభిమానాలతో సర్పంచ్ స్థానానికి ఎన్నికయ్యారు తప్ప ఏ పార్టీతో తమకు సంబంధం లేదని బాలు ముదిరాజ్ తేల్చి చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా తమకు రాజకీయ పార్టీలతో సంబంధాలు అంటగట్టడం తగదని బాలు ముదిరాజ్ హితవు పలికారు.

# ముచ్చింతల్ సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన గౌడ సంఘం నేత జనార్దన్ గౌడ్



రాజేంద్రనగర్,డిసెంబర్ 12(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ గ్రామానికి భారతీయ జనతా పార్టీ తరపున నూతన సర్పంచ్ గా ఎన్నికైన కత్తుల సుభాష్ ను గౌడ సంఘం అధ్యక్షుడు అల్లం జనార్దన్ గౌడ్ ఘనంగా సన్మానించారు. కత్తుల సుభాష్ తో పాటు ఉప సర్పంచ్ కడాల పాండు, వార్డు మెంబర్ కావలి కృష్ణ ను సైతం ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. నూతన సర్పంచ్ గా ఎన్నికైన సుభాష్ తో పాటు ఉప సర్పంచ్ పాండు ఇతర వార్డు సభ్యులను ఆయన అభినందించారు. వారి గెలుపు కోసం కృషి చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలను సైతం ఆయన అభినందించారు. కత్తుల సుభాష్ ఆధ్వర్యంలో ముచ్చింతల్ గ్రామంఅన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ముచ్చింతల్ గౌడ సంఘం అధ్యక్షుడు అల్లం జనార్దన్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# తాట్లవాయి గ్రామంలో అయ్యప్ప భక్తులకు ముస్లిం యువకుడి అన్న ప్రసాదం



రాయికల్ డిసెంబర్ 12 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో మహమ్మద్ నిజాముద్దీన్ అయ్యప్ప స్వాముల భక్తులకు అన్న ప్రసాదము పంపిణీ చేసి మతసామరస్యాన్ని చాటారు. ప్రేమ, సేవలే అన్ని మతాల సందేశమని భావించి నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ప్రశంసించారు. గ్రామంలో పరస్పర ఐక్యతకు ఇది మంచి నిదర్శనంగా నిలిచింది. ఈ చర్యను గ్రామ పెద్దలు, యువకులు అభినందించారు.

# ముచ్చింతల్ లో జొన్నాడ రాఘవేందర్ ను ఓదార్చిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

- 12 ఓట్ల తో సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన గులాబీ నేత జొన్నాడ రాఘవేందర్



రాజేంద్రనగర్,డిసెంబర్ 12 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 12 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి జొన్నాడ రాఘవేందర్ ను గులాబీ పార్టీ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఓదార్చారు. భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థి కత్తుల సుభాష్ చేతిలో కేవలం 12 ఓట్ల తేడాతో ఓటమిని చవిచూశారు రాఘవేందర్. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు శంషాబాద్ మండల్ బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి ముచ్చింతల్ లోని రాఘవేందర్ నివాసానికి వెళ్లిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.... స్వల్ప ఓట్ల తేడాతో రాఘవేందర్ ఓడిపోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాఘవేందర్ పోరాడి ఓడిన వీరుడని కార్తీక్ రెడ్డి ప్రశంసించారు. జొన్నాడ రాఘవేందర్ మంచితనం కారణంగా గ్రామంలోని అన్ని వర్గాలవారు మద్దతు ప్రకటించారని కార్తీక్ రెడ్డి గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, అయితే విజయం అంచు వరకు చేరి కేవలం 12 ఓట్ల తేడాతో జొన్నాడ రాఘవేందర్ ఓడిపోవడం అత్యంత బాధాకరమన్నారు. రాఘవేందర్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని కార్తీక్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఓటమితో కుంగిపోవద్దని చెప్పారు. కార్తీక్ రెడ్డి వెంట ఆ పార్టీ నేతలు బూరుకుంట సతీష్ (డిసిసిబి డైరెక్టర్), వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నా గెలుపు నల్లేరుపై నడకే : సిపిఎం బలపరిచిన బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి తోల్ల అశ్విని

- ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న చెన్నారం ప్రజలు



ఖమ్మం:(నగర నిజం బ్యూరో) డిసెంబర్ 12,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే,ప్రజలకి సేవ చేస్తూ,గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని, సిపిఎం బలపరిచిన బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి తోల్ల అశ్విని తెలిపారు. నేలకొండపల్లి మండలంలో చెన్నారం గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న ఆమె ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు.బిఆర్ఎస్ సిపిఎం కార్యకర్తలు,మద్దతుదారులతో కలిసి శుక్రవారం గ్రామంలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఉంగరం గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులో తనకి గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబంధు,రైతు భీమా,కల్యాణ లక్ష్మి,ఉచిత విద్యుత్,మిషన్ కాకతీయ,భగీరథ,రుణమాఫీ,కంటి వెలుగు,అమ్మఒడి, కేసిఆర్ కిట్,ఆరోగ్య లక్ష్మి,ఆసరా పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్, గొర్రెల పంపిణీ వంటి పథకాలను కేసీఆర్ ప్రవేశపెట్టారని వివరించారు.తనను గెలిపిస్తే ప్రభుత్వ పథకాలను గ్రామంలోని ప్రజలందరికీ పారదర్శకం అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.అపర దానకర్ణుడు,పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆశీస్సులతో తన గెలుపు నల్లేరు పై నడకేనని అశ్విని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మానుకొండ లక్ష్మణరావు, కిలారి వెంకన్న, చాగంటి మధుసూదన్ రావు, సిపిఎం నాయకులు రచ్చ నరసింహారావు,వార్డు అభ్యర్థులు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గులాబీ గూటికి చేరిన పెద్ద షాపూర్ బీజేపీ వార్డు సభ్యుడు బాలు గౌడ్

- బాలు గౌడ్ తో పాటు అనుచరులకు గులాబీ కండువా కప్పిన చెక్కల ఎల్లయ్య ముదిరాజ్
- పంచాయతీ పోరులో 12వ వాటి నుండి బీజేపీ అభ్యర్థిగా గెలిచిన బాలు గౌడ్




రాజేంద్రనగర్,డిసెంబర్ 12(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున 12వ వార్డు నుండి గెలుపొందిన బాలు గౌడ్ గులాబీ పార్టీలో చేరారు. ఈ మేరకు తన అనుచరగణంతో కలిసి శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు బాలు గౌడ్. శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 12వ వార్డు నుండి పోటీ చేసి గెలుపొందారు బాలు గౌడ్. బీజేవైఎం శంషాబాద్ మండల్ సీనియర్ నాయకుడైన బాలు గౌడ్ తో పాటు అతని అనుచరులు వేణు, రాము యాదవ్ తదితరులు స్థానిక మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్.

# నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ ఉప సర్పంచ్ ఎమ్మెల్యేను కలిసి పూలబోకే అందజేత



షాద్ నగర్, 12 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిచిన కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ సార వెంకటేష్ గౌడ్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీర్వదిస్తూ అభినందించారు.ఎన్నికల అనంతరం శుక్రవారం నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ సార వెంకటేష్ గౌడ్ తో పాటు వార్డు మెంబర్లు చించేటి లతా శివ, శివగళ్ళ సురేష్, ప్రసాద్ గౌడ్, శివగళ్ళ ప్రవీణ్, అగ్గి మమత సురేష్, బొమ్మగళ్ళ నర్సింలు, టైలర్ కృష్ణలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి పూలబోకే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొమ్ము కృష్ణ కంగ్రాజ్యులేషన్ మీ వెనక నేనున్నా. కాంగ్రెస్ ప్రజాపాలనలో ఆదర్శ పాలన అందించాలని కోరుకుంటున్నా" అని అన్నారు.నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీతో చరిత్ర సృష్టించిన నందిగామ సర్పంచ్ గెలుపు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, నందిగామలో ప్రజాపాలనకు పట్టం గట్టిన మండల ప్రజలందరికీ అభినందనలు తెలిపారు.

# శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ సీఐగా బాధ్యతలు స్వీకరించిన సంజీవ

- సీఐ సంజీవ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న కాంగ్రెస్ నేతలు రాచమల్ల సురేష్, జిల్లా ఆనంద్




రాజేంద్రనగర్,డిసెంబర్ 12(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా బి సంజీవ నియమితులయ్యారు. ఇంతకాలం ఇక్కడ ఇన్స్పెక్టర్ గా పని చేసిన బాలరాజు ను ప్రభుత్వం గచ్చిబౌలికి బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో ఆర్జిఐఏ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సంజీవ ను శుక్రవారం నాడు కాంగ్రెస్ సీనియర్ నేత రాచమల్ల సురేష్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్ సీఐ సంజీవను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు నూతన సీఐ సంజీవ కు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ సంజీవ.... ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చింతల్ లో వికసించిన కమలం

- 12 ఓట్ల మెజార్టీతో సర్పంచ్ గా ఎన్నికైన కత్తుల సుభాష్




రాజేంద్రనగర్,డిసెంబర్ 12(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కత్తుల సుభాష్ విజయం సాధించారు. తల సమీప ప్రత్యర్థి జొన్నాడ రాఘవేందర్ పై కేవలం 12 ఓట్ల స్వల్ప మెజార్టీతో ఆయన సర్పంచ్ స్థానానికి ఎన్నికయ్యారు. శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ సర్పంచ్ స్థానానికి మొత్తం ఐదుగురు అభ్యర్థులు పోటీపడ్డారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ తరపున అభ్యర్థిగా పోటీచేసిన కత్తుల సుభాష్ కు 643 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి జొన్నాడ రాఘవేందర్ కు 631 ఓట్లు వచ్చాయి. మరో అభ్యర్థి ప్రశాంత్ కు 27 ఓట్లు రాగా తిరుపతి అనే అభ్యర్థికి 5, జేడీ రమేష్ కు 9 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఈ నేపథ్యంలో జొన్నాడ రాఘవేందర్ పై 12 ఓట్ల స్వల్ప మెజార్టీతో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కత్తుల సుభాష్ విజయం సాధించి సర్పంచ్ సీటును కైవసం చేసుకున్నారు. సర్పంచ్ స్థానానికి ఎన్నికైన కత్తుల సుభాష్ ను భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండలం మాజీ అధ్యక్షుడు కొమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆ పార్టీ జిల్లా సీనియర్ నేతలు బీర్ల పెంటయ్య, చంద్రయ్య, ప్రదీప్ తదితర నేతలు అభినందించారు.

# రాయికల్ అయ్యప్ప దేవాలయంలో కాల బైరవ హెూమం



రాయికల్ డిసెంబర్ 12 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ని అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం కాలభైరవ హెూమం ఘనంగా నిర్వహించారు. పండితులు సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ ,భగత్ శర్మ ఆధ్వర్యంలో కలశ స్థాపన , విశిష్టార్చన వంటి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ట్రస్ట్ అధినేత చెన్నమనేని హిమవంతరావు , అయ్యప్ప దీక్ష పరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE